రఘురామకృష్ణంరాజు విజయోత్సాహం

ప్రజాశక్తి

ఉండి ఎమ్మెల్యే
రఘురామకృష్ణంరాజు
విజయోత్సవ
ప్రత్యేక అనుబంధం

పశ్చిమగోదావరి జిల్లా

జూన్ 2024

Advt.feature

అభివృద్ధే ధ్యేయం

ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ప్రజలు అందించిన చారిత్రాత్మక విజయం తన బాధ్యతను మరింత పెంచిందని ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నామినేషన్ల సమయంలో అనూహ్యంగా ఉండి ఎంఎల్ఎ అభ్యర్థిగా తన పేరు ప్రకటించారని గుర్తు చేశారు. అప్పటి సిట్టింగ్ ఎంఎల్ఎ మంతెన రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు నాటి నుంచి ఎన్నికల ప్రచారంలో తనతో నిర్విరామంగా ఉన్నారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం పట్ల అన్ని తరగతుల ప్రజల్లో పెద్దఎత్తున ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం ప్రస్తుత ఎన్నికల ఫలితాలని తెలిపారు. ఉండిలో భారీ మెజార్టీ కోసం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని వివరించారు.

ప్రజాశక్తి: ఎన్నికల ఫలితాలపై మీ అభిప్రాయం ఏమిటి?

ఎంఎల్ఎ: ఎన్నికల ఫలితాలు నాకు ఎంతో ఆనందాన్నిచ్చాయి. ఇంతకు ముందు ఎన్నడూ లేనివిధంగా 56,777 ఓట్ల మెజార్టీని ఉండి నియోజకవర్గ ప్రజలు నాకు ఇచ్చారు. నాపై వారికున్న అభిమానం ఎనలేనిది. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి పని చేస్తాను. ఇంతటి విజయాన్ని కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటాను.

ప్రజాశక్తి: నియోజకవర్గంలోని సమస్యలపై మీ పని ఎలా ఉంటుంది?

ఎంఎల్ఎ: నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు ఇంకా ఉన్నాయి. వాటిని రానున్న ఐదేళ్లకాలంలో తప్పనిసరిగా పరిష్కరిస్తాను. అందుకు ప్రజలు, అధికారులు, నాయకుల సహకారం కూడా కావాలి. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో ప్రజలు భారీ ఆధిక్యతను ఇచ్చారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా. నియోజకవర్గ ప్రజలకు నేనిచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కషి చేస్తాను. వైసిపి ప్రభుత్వం రైతులకు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టు పనులు పక్కన పెట్టేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో పోలవరం, అమరావతి ..2లో

ఊరికి ఉపకారులు..!

కలవపూడిలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి - కాళ్ల

జన్మభూమి రుణం తీర్చాలనే ఆశయంతో పేదలకు నీటిశుద్ధి ప్లాంటు ఏర్పాటు చేసి ఉచితంగా తాగునీరు అందించే వారు అరుదుగా ఉంటారు. అటువంటి వారిలో ఉండి మాజీ ఎంఎల్ఎ, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెదనరసింహారాజు ముందు వరుసలో ఉన్నారు. ఆయన స్వగ్రామం కలవపూడి. గ్రామంలో ప్రధానంగా ఆక్వా సాగు ఉంది. ఆక్వా సాగుతో నీరు కలుషితంగా మారింది. ప్రజలకు రక్షిత నీరు అందించాలనే ఉద్దేశంతో సొంత నిధులు లక్షలాది రూపాయలు వెచ్చించి మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెదనరసింహారాజు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ప్రజా ప్రయోజనార్థం కలవపూడి గ్రామంపై రామరాజు, నరసింహారాజుకు ఉన్న మమకారం, ప్రేమ వెలకట్టలేనిది.



ఉచిత వాటర్ ప్లాంట్ వద్ద నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

తండ్రి పేరుతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

కలవపూడి సహకార బ్యాంకు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో గ్రామ ప్రజలకు రక్షిత నీరు అందించే లక్ష్యంతో మంతెన చిన వెంకట్రాజు స్థలాన్ని కేటాయించారు. వారి కుమారులు మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు, ఆయన సోదరుడు మంతెన పెద నరసింహారాజు వాటర్‌ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్లాంట్‌ను అప్పటి ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ ప్రజలందరికీ 15 సంవత్సరాలుగా ఉచితంగా నీటిని నిరంతరం అందిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం...



మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు

ఉప్పుటేరు తీరప్రాంతంలో ఆక్వాసాగు చేయడంతో పంట కాలువలు కలుషితమయ్యాయి. నీటి కాలుష్యం అంటే సాధారణ మానవ కార్యకలాపాల ఫలితంగానూ నీటి వనరులు కలుషితమయ్యాయి. సహజ వాతావరణంలో కలుషితాలను ప్రవేశపెట్టినప్పుడు నీటి కాలుష్యం ఏర్పడుతుంది. ఉదాహరణకు, తగినంతగా శుద్ధి చేయని మురుగునీటిని సహజ జలాల్లోకి విడుదల చేయడం వల్ల నీటి కాలుష్యానికి దారి తీస్తుంది. దీంతో ఈ నీటిపై ఆధారపడి ఉండేవారిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వాటర్ ప్లాంట్‌ను నిర్మించాం.

15 ఏళ్ల నుంచి ఉచితంగా నీరందిస్తున్నాం

మంతెన పెద నరసింహారాజు, మాజీ ఎంఎల్ఎ సోదరుడు

తమ తండ్రి మంతెన చిన వెంకట్రాజు పేరుతో నేను, నా సోదరుడు మాజీ ఎంఎల్ఎ రామరాజు వాటర్ ప్లాంట్ నిర్మించి ఉచితంగా నీరందిస్తున్నాం. నీటిని శుద్ధి చేసే యంత్రాల మరమ్మతులు, నిర్వహణకు ప్రతినెలా సుమారు రూ.40 వేల ఖర్చవుతుంది. నీటిని శుద్ధి చేసి స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నాం. వావిలాలపాడు, మామిడిపూడి, గరువు, పల్లిపాలెం, కలవపూడి గ్రామాల ప్రజలు వాటర్‌ప్లాంట్ నుంచి నీటిని తీసుకెళ్తున్నారు.

అభివృద్ధే ధ్యేయం

(మొదటి పేజీ నుంచి)

పనులు పూర్తవుతాయి.

ప్రజాశక్తి: మీ నియోజకవర్గంలో కాలువ పనుల పరిస్థితి ఏమిటి?

ఎంఎల్ఎ: కాలువ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరతా. వరి సాగుకు ఇబ్బంది లేకుండా కాలవల్లో ఉన్న గుర్రపు డెక్క, తూడు తొలగింపునకు గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కోట్లే కేటాయించింది. నియోజకవర్గంలో ఇరిగేషన్ సమస్యలు పరిష్కరిస్తాను. ప్రజల భాగస్వామ్యంతో 'ఉండి' నియోజకవర్గాన్ని అభివద్ధి చేయాలనే సదుద్దేశంతో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సహకారంతో సిఎం చంద్రబాబు ప్రోత్సాహంతో ఈ ప్రయత్నానికి నాంది పలికాం. ఉండి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఉండి ఇరిగేషన్ ఫండ్ పేరిట కలెక్టర్‌తో అక్కౌంట్ ఓపెన్ చేయించి, రూ.50 లక్షలు జమ చేసి అభివృద్ధి చేస్తాం.

ప్రజాశక్తి: ఆక్వా రైతుల ఇబ్బందులేమిటి? రైతుల అభ్యున్నతికి టిడిపి కూటమి ఏం చేయనుంది?

ఎంఎల్ఎ: వైసిపి ప్రభుత్వ హయాంలో ఆక్వా, వరి రైతులకు ఇబ్బందులు తప్ప లాభాలేమీ లేవు. ఆక్వా రైతులు తీవ్ర ఒడిదుడుకుల నడుమ సాగు చేస్తున్నారు. వైరస్, వైట్‌కట్, ఇహెచ్‌పి వంటివి ఆక్వా సాగులో తరచూ తలెత్తుతున్నాయి. టిడిపి కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సబ్సిడీ రైతులందరికీ అందేలా కృషి చేస్తా.

ప్రజాశక్తి: గ్రామాల్లో తాగునీటి సమస్యపై మీ అభిప్రాయం?

ఎంఎల్ఎ: నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో 90 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. 50 ఆర్ఓ ప్లాంట్లు వినియోగంలో లేవు. ఆర్ఓ ప్లాంట్లు పునరుద్ధరించి పూర్తిస్థాయిలో ఆర్ఓ ప్లాంట్లు వినియోగంలోకి తీసుకొస్తాం.

ప్రజాశక్తి: నియోజకవర్గ అభివృద్ధికి మీ ప్రణాళికలు?

ఎంఎల్ఎ: ఉండి నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్య నివారణా చర్యలు చేపట్టి ప్రతి ఇంటికీ నీరందిస్తాం. నియోజకవర్గంలో సాగు, మురుగు కాలువల్లో ప్రతియేటా పంటల సాగుకు ముందే పూడిక తీయించి మరమ్మతులు పూర్తి చేయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తాం. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఎటువంటి షరతులూ లేకుండా రూ.1.50 పైసలకు అందిస్తాం. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు సబ్సిడీపై అందించి ఆక్వా రైతులు ఆదుకుంటాం.

ప్రజాశక్తి: అభివృద్ధి పనుల పరిస్థితి ఏమిటి?

ఎంఎల్ఎ: నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన వంతెనల స్థానంలో కొత్త వంతెనల పున:నిర్మాణం. వెంకయ్య వయ్యేరు పంట కాలువపై రూ.30 కోట్ల ప్రాజెక్టు వినియోగంలోకి తీసుకురావాలి. ఉప్పుటేరు ఆధునికీకరణ పనులు చేపట్టాలి. ఆర్ఓ ప్లాంట్ల పున:నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

ప్రజాశక్తి: నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం?

ఎంఎల్ఎ: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలన్నా, సంక్షేమ పథకాల అమలతోపాటు నిరుపేదలు, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నా సిఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుంది.

నైతిక విలువల మాట... స్ఫూర్తి బాట

ఉండి, కోపల్లెలో ఐక్యత బృందం ప్రయత్నం

ప్రజాశక్తి - కాళ్ల

నైతిక విలువలు తగ్గిపోతున్న ప్రస్తుత సమాజంలో ఎందరో మహానుభావులు వారి సందేశాల ద్వారా సమాజంలో మార్పు కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ మార్పు అనేది విద్యార్థి దశ నుంచి ఉంటే ఉన్నత విలువలతో జీవిస్తూ అటు సమాజానికి... ఇటు దేశానికి ఉపయోగపడే వ్యక్తిగా మారతారు. సమాజంలో మార్పు రావాలంటే సామాజిక వైద్యులుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే సాధ్యమవుతుంది. కోపల్లె హైస్కూలులో చిత్రలేఖన ఉపాధ్యాయుడు యలమర్తి శ్రీనివాసాచారి తన ఆలోచనకు ప్రాణం పోసి ఐక్యత విభాగాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పని చేసి పురస్కారాలు పొందిన మేధావులు, విద్యావంతుల సూచనలతో కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించుకున్నారు.

నానాటికి సమాజంలో నైతిక విలువలు కనుమరుగుతున్నాయి. విద్యార్థి దశలో మార్కులు, ర్యాంకులతో పోటీ తర్వాత జీవితం యాంత్రికమైపోతుంది. మన తాత, ముత్తాతలు, రక్త సంబంధికులెవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో మార్పు తెచ్చేలా భావితరానికి నైతిక విలువలతో కూడా విద్యనందించే కార్యక్రమం ఉండిలో ప్రారంభమై కోపల్లెలో కొనసాగుతుంది.

విద్యలో పురోగమనం, విలువలతో తిరోగమనంలో ఉన్న ప్రస్తుత సమాజంలో విద్యార్థి స్థాయి నుంచి నైతిక విలువలు గ్రామీణ విద్యార్థులకు నేర్పించాలని తలంపుతో స్ఫూర్తి ప్రదాతలైన ఎపిజె అబ్దుల్ కలాం, పద్మభూషణ్ సుధామూర్తి ఆశయాలతో ఐక్య నేషనల్ ఫౌండేషన్ ఏర్పడింది. ఐక్య నేషనల్ ఫౌండేషన్‌ను 2022లో స్థాపించారు. ఈ ఫౌండేషన్‌లో సభ్యులుగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు 18 సభ్యులతో ఏర్పాటు చేశారు. మొట్టమొదటిగా ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌వి.రమణ ప్రారంభించారు. ఫౌండేషన్ వార్షికోత్సవానికి విచ్చేసి విద్యార్థులను అడిగి వారిలో వచ్చిన మార్పులు గమనించి ప్రశంసలు అందించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు 33 సభ్యులతో ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల అనుమతితో 2022లో బాలల దినోత్సవం నుంచి ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తెచ్చారు.

ఈ బృందాల్లో విద్యార్థుల కార్యకలాపాలు స్ఫూర్తిదాయకంగా ఉండటంతో ఇతర జిల్లాలోని వివిధ పాఠశాలల్లోను ఈ కార్యక్రమం అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. 2023- 2024 సంవత్సరానికి పశ్చిమగోదావరి జిల్లాలోని పాఠశాలల్లో ఏర్పాటు చేయడానికి అనుమతి తీసుకున్నారు.

33 మంది సభ్యులతో పలు కార్యక్రమాలు

కోపల్లె గ్రామంలో మంతెన దుర్గరాజు-రాజయమ్మ హైస్కూలులో ఇటీవల డిఇఒ ఆర్‌వి.రమణ చేతుల మీదుగా పద్మభూషణ్ సుధామూర్తి పేరున గ్రూపు ప్రారంభించారు. కోపల్లె పాఠశాలలోని విద్యార్థులకు విలువలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, మట్టి బొమ్మల తయారీ, గ్రీటింగ్స్, మొదలైన వాటిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి ఫౌండేషన్ ద్వారా బహుమతులు అందించారు. పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం, స్వాతంత్ర దినోత్సవం, గురుపూజోత్సవం నిర్వహించి విద్యార్థులకు బహుమతులు, గురువులను జ్ఞాపకలతో సత్కరించారు. పాఠశాలలు ఏర్పాటు చేసిన గ్రూపుల ద్వారా ప్రతిరోజు పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు, ప్రకతి సేవా, సంరక్షణ కార్యక్రమాలు, నైతిక విలువలు అవగాహన సంస్కృతి కార్యక్రమాల్లో శిక్షణ, మొదలైన కార్యక్రమాలు ఫౌండేషన్ నిర్వహిస్తుంది. ప్రతి ఆదివారం గ్రూపులోని సభ్యులైన విద్యార్థులు వారి వారి గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులకు, పెద్దలకు పండ్ల పంపిణీ చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం, నేత్రదానం తదితర అంశాలపై గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 33 మంది సభ్యులతో ఏర్పడిన గ్రూపు పెదఅమిరం, వాండ్రం, కోపల్లె, జక్కరం గ్రామాల్లో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత, సేవాగుణం, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, పెద్దలు, గురువుల పట్ల పూజ్యభావం కలిగి ఉండటం మొదలగు అంశాల్లో తల్లిదండ్రుల అనుమతితో వారి సహాయ సహకారాలతో గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆరు అంశాల్లో...

సేవ, నిజాయితీ, గౌరవం, జ్ఞానం, ప్రేమ, కృతజ్ఞత అంశాలు రూపొందించి ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, మానవ విలువలు, సంస్కారవంతమైన విద్యకు పునాది వేస్తుంది. కమిటీలో సభ్యులైన విద్యార్థులు ఉదయాన్నే తమ తల్లిదండ్రులు, పెద్దలకు నమస్కరించి తమ దైనందిన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. పాఠశాలల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, మొక్కల పెంపకంలో భాగస్వాములవుతారు. విద్యతో పాటు ఆటపాటలు, కథలు, నాటికలు ఏకాపాత్రాభినయం తదితర సాంస్కృతిక పోటీల్లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సెలవు రోజుల్లో యోగా, ధ్యానం, సంగీతం, నృత్యం వంటి అంశాల్లో నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నారు. బృంద నాయకత్వ బాధ్యతలను ప్రతినెలా ఓ విద్యార్థికి అప్పగిస్తారు. వీరు అందించే సేవల ఆధారంగా ఉత్తమ నాయకత్వ, సేవా క్రమశిక్షణ, అభ్యసన, నిజాయితీ విభాగాల్లో తల్లిదండ్రులు ప్రముఖుల సమక్షంలో బహుమతులు అందిస్తున్నారు.

భవిష్యత్ తరాలకు విలువలు నేర్పాలి

ముదునూరి శివరామరాజు,ఐక్య నేషనల్ ఫౌండేషన్,చైర్మన్

ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయ్యాను. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అందుకున్నాను. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ, అనాదిగా వస్తున్న మన ఆచారాలను, సాంప్రదాయాలను ప్రస్తుత సమాజంలో విద్యార్థులకు నేర్పటం అశ్రద్ధ చేస్తున్నాం. ఒకప్పటి ఉమ్మడి కుటుంబాల ద్వారా, తాతయ్యలు అమ్మమ్మలు నానమ్మల ద్వారా పిల్లలు చక్కటి విలువలు నేర్చుకునే వారు. ప్రస్తుతం చిన్న కుటుంబాల్లో తల్లిదండ్రులు వారి వారి పనుల్లో బిజీగా ఉండటం వల్ల ఆ విలువలు నేర్పేవారు లేక విద్యార్థులు అవి నేర్చుకోవటానికి అవకాశం లేకుండా పోయింది. మరి దీనిని ఇలాగే వదిలేస్తే భవిష్యత్ తరాలకు విలువలు నేర్పే వారే ఉండరు. మా ఐక్య నేషనల్ ఫౌండేషన్ ద్వారా ఆరో తరగతి నుంచి ఆ విలువలు నేర్పించాలని మా ఈ ప్రయత్నం.

చిన్నతనం నుంచి ఐక్యత ఆలోచన

ఫౌండేషన్ కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపల్, కార్యదర్శి

చిన్నతనం నుంచి ఐక్యత ఆలోచన ద్వారా ఒక మంచి సమాజాన్ని రేపటి తరం కోసం నిర్మించే అవకాశం ఉందనే సదాలోచనతో డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం పద్మభూషణ్ సుధామూర్తిల స్ఫూర్తి ప్రదాతలుగా ప్రేమ, కృతజ్ఞత, జ్ఞానం, నిజాయితీ, సేవ, గౌరవం ఇవన్నీ కూడా విద్యార్థులకు పాఠశాలలో నేర్చుకునేటటువంటి ఆలోచన, సమయం నేర్పేటటువంటి అవకాశం అధ్యాపకులకు తగ్గుతున్న సందర్భంగా కొందరు సమాజ శ్రేయస్సు, విద్యార్థుల భవిష్యత్తు ఆలోచించేటటువంటి అధ్యాపకుల సహకారంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శ్రద్ధగా అన్ని విషయాలు ఇంకా నేర్చుకోవాలి. అటువంటి తపనతో ఉన్న విద్యార్థులను ఎంపిక చేసుకుని ప్రకృతి సేవ, దేశభక్తి, వృద్ధులకు సహాయం, ధ్యానం, వ్యాయామం, మాతృ పితృభక్తి, గురుభక్తి, లలిత కళలపై అభిమానం ఇలా పెంచి మంచి యువతరాన్ని భవిష్యత్తుకు అందిస్తే తరతరాలు ఆ స్ఫూర్తితో ముందుకు వెళ్తుందనేటువంటి ఆలోచనతో వ్యవస్థాపక అధ్యక్షులు యలమర్తి శ్రీవాసాచారి, డ్రాయింగ్ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

మార్పు మొదలైంది

కోపల్లె హైస్కూల్ చిత్రలేఖ ఉపాధ్యాయుడు, ఐక్య నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాసాచారి,

మన సంస్కృతి, సాంప్రదాయాలు, సమాజ స్థితిగతులపై భావితరానికి అవగాహన కల్పించేందుకు ఐక్యత కమిటీ కృషి చేస్తోంది. సమాజం కోసం ఏం చేయాలో విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. అనుకూల, సానుకూల ధోరణితో సాగే ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మార్పు వస్తోంది.

ఉద్దండులున్నా.. సమస్యలు దండి..!

ప్రధాన సమస్యలతో జనం విలవిల

నీరు కొనుగోలు చేయనిదే తడవని గొంతు

ఉండి వంతెన సెంటర్, ఆకివీడుల్లో ట్రాఫిక్ చిక్కులు

ఉద్దండుల నిలయం ఉండిలో సమస్యలు దండిగానే పేరుకుపోయాయి. ఇక్కడ నుంచి ప్రముఖులు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనా.. మంత్రివర్గంలో స్థానం సంపాదించినా కొన్ని సమస్యలు అపరిష్కృతంగానే మిగిలిపోయాయి. ఆయా సమస్యలు ఎన్నికల సమయంలోనే నేతల ప్రచారంలో ప్రస్తావనకు రావడం, ఆపై వాటిని మరువడం సర్వసాధారణమైంది.

కాళ్ల : సుదూర ప్రాంతాల నుంచి బిందెలతో తాగునీరు తెచ్చుకుంటున్న మహిళలు

ప్రజాశక్తి - కాళ్ల, ఉండి, ఆకివీడు, పాలకోడేరు

నియోజకవర్గంలో వరి, ఆక్వా ప్రధాన పంటలుగా ఉన్నాయి. తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కొల్లేరు మూడో కాంటూరుకు కుదింపు, ఉప్పుటేరు ముంపు, వెంకయ్య, వయ్యేరు పైపులైను రూ.30 కోట్ల ప్రాజెక్టు పనులు అసంపూర్ణంగా ఉండటం జనాన్ని వేధిస్తున్నాయి. పంట, మురుగు కాలవల ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో వరి, ఆక్వా రైతులు ఏటా నష్టపోతున్నారు. పంట, మురుగు కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాల్సిన ఉండగా ఆ దిశగా చర్యలే శూన్యం. ఆకివీడు నగర పంచాయతీలో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది.

ఆకివీడు మండలం తాళ్లకోడేరు కాలనీవాసుల ఆదోళననుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం(ఫైల్‌ఫొటో)

ఆక్వా రంగం నుంచి వచ్చే వ్యర్థాల వల్ల పంట కాలువలు, తాగునీటి చెరువులు, బోదెలు, భూగర్భ జలాలు, బావులు కలుషితమై తాగునీటి కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రజలు తాగునీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. బావుల్లో ఉప్పునీరు కనీసం వాడకానికి పనికిరాకుండా పోతోంది. సముద్ర తీర ప్రాంతం కావడంతో భూగర్భ జలాలు పూర్తిగా ఉప్పుమయమైపోయాయి. నియోజకవర్గంలో ఆక్వా రంగం గణనీయంగా విస్తరించడంతో అన్ని ప్రాంతాలకూ స్వచ్ఛమైన తాగునీరు ఉండటం లేదు. సుజల స్రవంతి ఆర్‌ఒ తాగునీటి పథకాలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్వా ఉత్పత్తులు ఏటా పెరుగుతున్నా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న కోల్డ్ స్టోరేజీల హామీని నెరవేర్చాలని ఆక్వా రైతులు కోరుతున్నారు. రహదారులు అధ్వానంగా ఉండగా వంతెనలు శిథిలావస్థకు చేరాయి. కోపల్లె వద్ద నూతన వంతెన నిర్మాణం మాటలకే పరిమితమైంది.

కాళ్ల మండలం కలవపూడిలో రెండో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 2014లో శంకుస్థాపన జరిగినా ఇప్పటివరకు ఎటువంటి పనులూ జరగలేదు. పదేళ్లయినా నిర్మాణ పనులు మొదలు కాలేదు. కాళ్ల పిహెచ్‌సి నూతన భవన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఉండి, కాళ్ల మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటు ఇప్పటికీ కలగానే మిగిలిపోయింది. పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినా నిర్మాణ వ్యయం పెరగడంతో లబ్ధిదారులు అప్పు చేసి నిర్మాణాలు చేపట్టి బిల్లులు అందక అవస్థలు పడుతున్నారు. ఉండి అక్విడెక్ట్, పంట, మురుగు కాలవలు, లాకులు, షట్టర్ల ఆధునికీకరణ పనుల సంగతి వేసవిలోనూ మరిచారు.

కాలనీ ఇచ్చారు.. సౌకర్యాలు మరిచారు

తాళ్లకోడు కాలనీలో పెద్దసంఖ్యలో ఇళ్లు మంజూరు చేశారు. పేదలపై ఒత్తిడి తెచ్చి ఇళ్లు నిర్మించుకునేలా చేశారు. అయితే వీధి దీపాలు, డ్రెయిన్లు, రోడ్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పన సైతం మరిచారు. దీనికితోడు దొంగల బెడద పెరగడంతో జనం బెంబేలెత్తారు. సిపిఎం ఆధ్వర్యాన ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేసిన ఫలితంగా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కొన్ని సమస్యల నుంచి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. ఆయా సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. నగర పంచాయతీగా గ్రేడ్ మారినా సౌకర్యాల కల్పన మాత్రం పంచాయతీకన్నా తక్కువగానే ఉన్నాయని జనం లబోది బోమంటున్నారు. ఇక ఈ మండలంలో కొల్లేరు వాసుల సమస్యలు చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సంగతి తెలిసిందే.

ఉండి పెదవంతెన సెంటర్‌లో స్తంభించిన ట్రాఫిక్ (ఫైల్‌ఫొటో)

ఇక మండల కేంద్రమైన ఉండిని ట్రాఫిక్ సమస్య పట్టిపీడిస్తోంది. ప్రధాన కూడలిలో ఉన్న వంతెన సెంటర్‌లో ట్రాఫిక్ తరచూ స్తంభిస్తోంది. ఓపక్క బస్టాండ్, మరోవైపు భీమవరం నుంచి ఆకివీడు వైపు వంతెన పైనుంచి మలుపు తిరగడం ఇబ్బందికరంగా మారడంతో తరచూ ఆకివీడు, ఉండివైపు ట్రాఫిక్ స్తంభిస్తోంది. అలాగే ఉండి - ఆకివీడు మార్గంలో ఉండి ప్రవేశంలో ఉన్న రైల్వేగేటు వద్ద నిర్మిస్తున్న ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం నత్తనడకన సాగుతోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. చాలాగ్రామాలకు ఈ మండలంలో రవాణా సౌకర్యమూ లేదు.

ఇక పాలకోడేరు మండలం అంటే గుర్తొచ్చేది అల్లూరి సీతారామరాజు. ఆయన స్వగ్రామం మోగల్లు ఈ మండలంలోనే ఉంది. ఆయన పేరిట ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు హడావుడీ చేయడం మినహా కార్యరూపం దాల్చలేదు. గ్రామంలో అల్లూరి స్మృతివనం కూడా క్షత్రియ సేవా సమితి నిర్మించి అభివృద్ధి చేస్తోంది. ఈ మండలంలో జాతీయ రహదారిపై పాలకొల్లు-భీమవరం నడుమ శృంగవృక్షం వద్ద ఉన్న రైల్వేగేటు వల్ల తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ మార్గంలో ప్రయాణం అంటేనే అందరికీ తొలుత గుర్తొచ్చేది శృంగవృక్షం రైల్వే గేటు. ఇక్కడ ఓవర్‌బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో బైపాస్ రోడ్డు నిర్మిస్తామని పాలకులు ప్రకటించడంతో సమస్య పరిష్కారమవుతుందని అంతా భావించారు. అయితే ఈ సమస్య పరిష్కార దిశగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఈ మండలంలోని డెల్టా పేపర్ మిల్లు మూతపడడంతో వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. కార్మిక సంఘాలు, వామపక్షాలు, ప్రధానంగా సిఐటియు ఈ మిల్లును తెరవాలని పోరాడాయి తప్ప అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతి నిధులు మాత్రం స్పందించిన దాఖాల ల్లేవు. మరి ఈ సమస్యలపై కొత్త ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచిచూడాలి.

పాలకోడేరు మండలం మోగల్లులో నిర్మాణంలో ఉన్న అల్లూరి స్మృతివనం

దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

వేంపాడు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నాగమురళీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాళ్ల

దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి పనులు చేయడంతో పాఠశాల ఆహ్లాదకరంగా ఉందని వేంపాడు (హిందూ) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెల్లంకొండ నాగమురళీశ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వేంపాడు గ్రామానికి చెందిన పూర్వవిద్యార్థులు డాక్టర్ వేగేశ్న రామకృష్ణంరాజు, వేగేశ్న రామకృష్ణంరాజు (అభిరుచి కృష్ణంరాజు), వేగేశ్న కాశీ విశ్వేశ్వరరావు (అభిరుచి కాశీ), రిటైర్డ్ జెడిఎ వేగేశ్న పుల్లరాజు, వేగేశ్న వంశీ, ఉప సర్పంచి వేగేశ్న సుమన్ పలువురు గ్రామస్తులు తమ పాఠశాల అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సౌకర్యాలు ఏర్పడ్డాయన్నారు. వారు చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సాయం ప్రతి ఏటా చేస్తున్నారన్నారు. విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్నారన్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రగతి సోపానాలుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. బంగారమ్మ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో కంప్యూటర్లు ఏర్పాటు చేసి ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆధునిక వసతులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన (స్మార్ట్ టీవీలతో) తరగతులు నిర్వహణ చేస్తున్నామన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడం, మన సాంప్రదాయాల పట్ల నిబద్ధత కలిగించే విధంగా వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణ చేస్తున్నామన్నారు. పాఠశాల ఆవరణ మొక్కలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.





అన్నింటా ప్రత్యేకం.. నరసాపురం

నరసాపురం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో తీర, డెల్టా ప్రాంతం విస్తరించి ఉంది. ఇక్కడ వరితోపాటు ఆక్వా సాగు పెద్దఎత్తున ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాజకీయాలకు కేంద్ర బిందువైన భీమవరమే ఈ నియోజకవర్గంలోని ప్రధాన పట్టణం, నూతన పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం. ఈ నియోజకవర్గంలో ఆది నుంచి కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. 1957లో జరిగిన తొలి ఎన్నికల్లోనే కమ్యూనిస్టు పార్టీ నేత ఉద్దరాజు రామం ఈ స్థానం నుంచి ఎన్నికయ్యారు. తర్వాత కాలంలోనూ కాంగ్రెస్ అభ్యర్థులకు కమ్యూనిస్టు అభ్యర్థులు ధీటైన పోటీనిచ్చారు. 1991లో అప్పటి పివి.నరసింహారావు ప్రభుత్వం సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు దాన్ని రక్షించేందుకు ఇదే నియోజకవర్గం నుంచి టిడిపి ఎంపీగా ఉన్న భూపతిరాజు విజయకుమార్‌రాజు టిడిపి పార్లమెంటరీ పార్టీలో చీలిక తీసుకొచ్చి కాంగ్రెస్ పక్షాన చేరడం పెద్ద సంచలనం సృష్టించింది. ఇక్కడ నుంచి ఎంపీగా ఎన్నికైన సినీ నటుడు యువి.కృష్ణంరాజు ఎన్‌డిఎ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పని చేశారు. ఈ నియోజకవర్గ పరిధిలోని ఆంధ్రా సుగర్స్‌తోపాటు డెల్టా పేపర్‌మిల్లు మూతపడటం వేలాది మంది కార్మికులను రోడ్డున పడేసింది. ఆక్వా చెరువుల కాలుష్యం డెల్టా వాసులను ప్రమాదకర కేన్సర్ బారినపడేటట్లు చేస్తోందనే ఆరోపణలున్నాయి. కేంద్రీయ విద్యాసంస్థ నిట్ ఈ నియోజకవర్గంలోనే ఉండగా ప్రముఖ విద్యాకేంద్రంగా భీమవరం విరాజిల్లుతున్న సంగతి తెలిసిందే.

సంవత్సరం	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
1957	ఉద్దరాజు రామం	సిపిఐ	ఎం.బాపినీడు	కాంగ్రెస్
1962	డి.బలరామరాజు	కాంగ్రెస్	ఉద్దరాజు రామం	సిపిఐ
1967	డి.బలరామరాజు	కాంగ్రెస్	ఉద్దరాజు రామం	సిపిఎం
1971	ఎంటి.రాజు	కాంగ్రెస్	ఉద్దరాజు రామం	సిపిఎం
1977	ఎ.సుభాష్‌చంద్రబోస్	కాంగ్రెస్	ఉద్దరాజు రామం	సిపిఎం
1980	ఎ.సుభాష్‌చంద్రబోస్	కాంగ్రెస్(ఐ)	ఉద్దరాజు రామం	సిపిఎం
1984	బిహెచ్.విజయకుమార్‌రాజు	టిడిపి	ఎ.సుభాష్‌చంద్రబోస్	కాంగ్రెస్
1989	బిహెచ్.విజయకుమార్‌రాజు	టిడిపి	నాచు శేషగిరిరావు	కాంగ్రెస్
1991	బిహెచ్.విజయకుమార్‌రాజు	టిడిపి	యువి.కృష్ణంరాజు	కాంగ్రెస్
1996	కొత్తపల్లి సుబ్బారాయుడు	టిడిపి	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్
1998	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్	కొత్తపల్లి సుబ్బారాయుడు	టిడిపి
1999	ఉప్పలపాటి వెంకటకృష్ణంరాజు	బిజెపి	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్
2004	సిహెచ్‌వి.హరిరామజోగయ్య	కాంగ్రెస్	ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు	బిజెపి
2009	కనుమూరి బాపిరాజు	కాంగ్రెస్	తోట సీతారామలక్ష్మి	టిడిపి
2014	గోకరాజు రంగరాజు	బిజెపి	వంకా రవీంద్రనాద్	వైసిపి
2019	కె.రఘురామకృష్ణంరాజు	వైసిపి	వి.శివరామరాజు	టిడిపి
2024	భూపతిరాజు శ్రీనివాసవర్మ	బిజెపి	గూడూరి ఉమాబాల	వైసిపి

నోటా 20 శాతం దాటితే ఎన్నిక రద్దు

నోటా అంటే నన్ ఆఫ్ ది ఎబౌవ్ అని అర్థం. 2009లో సుప్రీంకోర్టు ఎన్నికల అభ్యర్థులను తిరస్కరించే హక్కును కల్పిస్తూ నోటాను ప్రవేశపెట్టింది. 2014వ సంవత్సరం నుంచి నోటాను ఇవిఎంలలో నమోదు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే ఇవిఎం మిషన్‌లో చివరన ఉన్న నోటా ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. పోలైన ఓట్లలో నోటాకు 20 శాతం దాటితే ఆ నియోజకవర్గంలో ఎన్నికలను రద్దు చేస్తారు. మరలా ఎన్నికలను కొంత సమయం తర్వాత నిర్వహిస్తారు. ఇప్పటి వరకూ నోటా 20 శాతం దాటిన పరిస్థితి లేదు.

ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేయాలి

దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాట్ల వెంకటరామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి ఎంఎల్ఏగా కనుమూరు రఘురామకృష్ణంరాజు 56,777 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించి ఎంఎల్ఏగా ప్రమాణస్వీకారం చేయడం ఆనందంగా ఉందని దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దాట్ల వెంకటరామరాజు అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో యువతీ యువకులు టిడిపి కూటమి వైపు మొగ్గు చూపారన్నారు. కూటమి ప్రభుత్వంపై యువత పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పాలన జరగాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయాలని కోరారు.

రైతుల నుంచి విరాళాల సేకరణ సరైంది కాదు

సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - కాళ్ల

కాలువల అభివృద్ధికి రైతుల నుంచి విరాళాలు సేకరించడం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. వరి, ఆక్వా రైతులు ప్రభుత్వానికి నీటి తీరువా చెల్లిస్తున్నారన్నారు. ఇప్పటికే నష్టాల ఊబిలో ఉన్న రైతులపై విరాళాల పేరుతో మరింత భారం మోపడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిధులతో కాల్వలను అభివృద్ధి చేయాలన్నారు. ప్రస్తుతం పంట, మురుగు కాలువలు కాలుష్యమయంగా మారాయని తెలిపారు. వర్షాకాలంలో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. పంట కాలువల్లోకి చేప, రొయ్యల చెరువుల్లోని కలుషిత నీటిని నేరుగా వదిలేస్తున్నారని, దీంతో జల వనరులు కలుషితం కావడంతోపాటు వ్యాధులు కూడా పెరుగుతున్నాయన్నారు. గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. పంట, మురుగు కాలువల వ్యవస్థ పటిష్టానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. రొయ్యల చెరువులకు ఇన్‌లెట్, అవుట్‌లెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆక్వా పరిశ్రమల కాలుష్యం వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదిలేస్తున్నారని తెలిపారు. కొల్లేరు రైతుల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవాలని, ఉప్పుటేరు ముంపు నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆధునికీకరణ పనులు, రెగ్యులేటర్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. నిరుపయోగంగా మారిన వెంకయ్య-వయ్యేరు పైపులైను రూ.30 కోట్ల ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఆక్వా చెరువులకు చట్టవిరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని తెలిపారు. సారవంతమైన భూములకు ఆనుకుని బడా రైతులు చేపలు, రొయ్యల చెరువులు తవ్వడం వల్ల సన్న, చిన్నకారు రైతుల భూములు భూసారం కోల్పోతున్నాయని, ఫలితంగా దిగుబడులు తగ్గి ఆ రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించాలన్నారు. పంట నష్టపోయిన కౌలు రైతులకు పరిహారం వర్తింపజేయాలన్నారు. ఆక్వా పరిశ్రమల్లో వేలాది మంది పని చేస్తున్నా వారికి పనికి తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. సరైన భద్రత లేదని, పరిశ్రమల యాజమాన్యాలు కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రం ఉండిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. గరగపర్రులో వంతెన తక్షణం నిర్మించాలని, ప్రస్తుతం వందేళ్లకు పైబడిన వంతెన శిథిలావస్థకు చేరడమే కాక ఆ వంతెనకు రక్షణ గోడలు లేవన్నారు. కోపల్లె, ఉండి వంతెనల నిర్మాణాలనూ చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో దళితుల శ్మశాన వాటిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఉండిలో ఫ్లయ్‌ఓవర్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఆకివీడులోని తాళ్లకోడులో 74 ఎకరాల జగనన్న కాలనీలో సౌకర్యాలు కల్పించాలని కోరారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రహదారులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఉండి పంట కాలువ వద్ద నిర్మించిన అక్విడెక్టు శిథిలావస్టకు చేరిందని, దాని పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం సేవలు విస్తృతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఉండిలో రెండు సార్లు.. స్వతంత్రులదే విజయం

ప్రధాన పార్టీల అభ్యర్థులను తప్ప స్వతంత్ర అభ్యర్థులు ప్రచారంలో పెద్దగా ఉండరు. అదే స్వతంత్రులే ప్రముఖులైతే కొంత చర్చలో ఉండటం సర్వసాధారణం. ఉండి నియోజకవర్గంలో 1952 నుంచి ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఒక్కసారి మహిళ విజయం సాధించడం, ఆమె కూడా స్వతంత్ర అభ్యర్థి కావడం గమనార్హం.

ప్రజాశక్తి - కాళ్ల

1970లో జరిగిన ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కె.ఆండాలమ్మ విజయం సాధించింది. నియోజకవర్గ చరిత్రలో ఆమె ఒక్కరే మహిళా ఎంఎల్ఏగా గెలుపొంది రికార్డు సొంతం చేసుకున్నారు. మరో విశేషం ఏమిటంటే ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందిన ఆమె సమీప ప్రత్యర్థి జిఎస్.రాజు సైతం స్వతంత్ర అభ్యర్థే కావడం విశేషం.

భార్యాభర్తలిద్దరూ స్వతంత్రులుగానే గెలుపు

ఉండిలో రెండు సార్లు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. ఆ ఇరువురు భార్యాభర్తలు కావడం విశేషం. 1967లో కత్రెడ్డి కుసుమేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గోకరాజు రంగరాజుపై 4,397 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆయన ఆకస్మిక మరణంతో 1970లో ఉప ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికల్లో కుసుమేశ్వరరావు సతీమణి కత్రెడ్డి ఆండాలమ్మ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థి జిఎస్.రాజుపై 30,459 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

వారు భార్యాభర్తలు కావడం విశేషం

54 ఏళ్ల తర్వాత బరిలోకి బలమైన ఇండిపెండెంట్ అభ్యర్థి

ఉండి అసెంబ్లీ బరిలోకి సుమారు 54 ఏళ్ల తర్వాత బలమైన అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఈయన 2009, 2014 ఎన్నికల్లో టిడిపి తరపున గెలుపొందారు. 2019 ఎన్నికల్లో నరసాపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో టిడిపి నుంచి ఉండి ఎంఎల్ఎ టిక్కెట్ ఆశించారు. అయితే టిక్కెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. దీంతో చాలాకాలం తర్వాత ఉండి ఎన్నికల బరిలో బలమైన స్వతంత్ర అభ్యర్థి బరిలోకి దిగినట్లయింది. అయితే టిడిపి కూటమి జోరులో శివరామరాజుకు అనూహ్యంగా ఓట్లు తగ్గాయని అంచనా. ఈ నియోజకవర్గంలో ఎప్పటిలానే టిడిపి జెండా రెపరెపలాడింది.



రఘురామకృష్ణంరాజును సత్కరిస్తున్న నేతలు

టిడిపి కోట 'ఉండి' పదిలం

అత్యధిక మెజార్టీతో గెలుపు

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి అసెంబ్లీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ మరోసారి విజయాన్ని సొంతం చేసుకుంది. ఉండి నియోజకవర్గం టిడిపికి పెట్టని కోట కావడంతో టిడిపి కూటమి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు ఇక్కడ జయకేతనం ఎగురవేశారు. ప్రధానంగా టిడిపి, వైసిపి అభ్యర్థుల మధ్య ద్విముఖ పోటీ నెలకొంది. టిడిపి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణరాజు, వైసిపి అభ్యర్థి పివిఎల్.నరసింహరాజుపై గెలుపొందారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 2004లో మినహా మిగిలిన అన్ని ఎన్నికల్లో టిడిపినే ఇక్కడ విజయం సాధించింది. ఆకివీడు మండలం ఐ.భీమవరం గ్రామానికి ఉండి ఎంఎల్ఎ పదవి దక్కింది. టిడిపి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజు 56,777 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడం విశేషం.

అభ్యర్థుల ఇలాకాల్లో ఎవరికెన్ని ఓట్లు..!

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సరళిని పరిశీలిస్తే ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైసిపి మధ్య ప్రధాన పోటీ సాగింది. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఎ శివరామరాజు అంతగా పోటీ ఇవ్వలేకపోయారు. నియోజకవర్గంలోని 70 గ్రామాల్లో 238 పోలింగ్ బూత్‌లకుగాను 194 పోలింగ్ బూత్‌ల్లో టిడిపి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజుకు ఎక్కువ ఓట్లు పడ్డాయి. 42 బూత్‌ల్లో వైసిపికి, రెండు బూత్‌ల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థికి ఆధిక్యత లభించింది. కనుమూరు రఘురామకృష్ణంరాజు స్వగ్రామం ఆకివీడు మండలం ఐ.భీమవరంలో టిడిపికి 745 ఓట్ల ఆధిక్యత లభించింది. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పివిఎల్.నరసింహరాజు స్వగ్రామం యండగండిలో టిడిపికి 430 ఓట్ల అధిక్యం లభించడం గమనార్హం. వైసిపి మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్వగ్రామం కూడా ఇదే కావడం విశేషం.



ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు (శివ) స్వగ్రామం కలవపూడిలో శివకే 201 ఓట్ల మెజారిటీ వచ్చింది. టిడిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజు స్వగ్రామం కూడా ఇదే.

నాడు ఎంపీ.. నేడు ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు మొన్నటి వరకూ నరసాపురం ఎంపీగా ఉన్నారు. గతంలో వలె ఆయన ఈసారి టిడిపి కూటమి అభ్యర్థిగా నరసాపురం ఎంపీ స్థానం నుంచే బరిలో ఉంటారని అంతా భావించారు. అయితే అనూహ్యంగా చివరి క్షణంలో ఉండి నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆ సమయంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు బరిలో ఉండటంతో రఘురామకృష్ణంరాజు విజయావకాశాలు సన్నగిల్లుతాయని అంతా భావించారు. ఒకవేళ రఘురామ గెలిచినా మెజార్టీ తక్కువగానే ఉంటుందని అంచనా వేశారు. అయితే అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ 56,777 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

అభ్యర్థుల ఓటింగ్ శాతం ఇలా

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఒక్కసారి పరిశీలిస్తే సైకిల్ జోరు స్పష్టంగా కన్పించింది. టిడిపి అభ్యర్థి కనుమూరు రఘురామకృష్ణంరాజుకు 1,16,902 ఓట్లు అంటే 59.58 శాతం ఓట్లు లభించాయి. వైసిపి అభ్యర్థి పివిఎల్.నరసింహరాజుకు 60,125 ఓట్లు అంటే 30.76 శాతం ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో వైసిపి ఓట్లకు భారీగా గండి పడింది. కాంగ్రెస్ అభ్యర్థి వివి.గోపాలకృష్ణంరాజుకు 1157 ఓట్లు వచ్చాయి. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి వివి.శివరామరాజుకు 13,260 ఓట్లు అంటే 6.78 ఓట్లు దక్కాయి. ఇతరులు అందరికీ 2421 ఓట్లు అంటే 1.24 శాతం ఓట్లు వచ్చాయి. నోటాకు 1607 ఓట్లు అంటే 0.82 శాతం ఓటింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో టిడిపికి 44.46 శాతం ఓట్లు రాగా ఈసారి 59.58 శాతం ఓట్లు లభించాయి. గత ఎన్నికల్లో వైసిపికి 38.58 శాతం ఓట్లురాగా ఈసారి 30.76 శాతానికి పడిపోయింది. సుమారు 7.82 శాతం ఓటు బ్యాంక్‌కు గండి పడింది. కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాతం కూడా పడిపోయింది. గత ఎన్నికల్లో 1.04 శాతం ఓట్లురాగా ఈ ఎన్నికల్లో 0.59 శాతం మాత్రమే వచ్చాయి.

నకిలీ విత్తనాల విక్రయాలు అరికట్టేందుకు చర్యలు

మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ రహీం

ప్రజాశక్తి - మొగల్తూరు

నకిలీ విత్తనాల విక్రయాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ రహీం అన్నారు. బుధవారం మొగల్తూరులోని వరివి విత్తనాలు విక్రయ దుకాణాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో వరి విత్తనాలను సేకరించి పరీక్ష కేంద్రాలకు పంపించామని తెలిపారు.

వరి విత్తనాలు సేకరిస్తున్న ఎడి

నామినేటెడ్ అయ్యేదెవరో..!

పదవుల కోసం టిడిపి, జనసేనలో పోటాపోటీ

ఆలయ కమిటీ పదవులపై బిజెపి నాయకుల కన్ను

19 మార్కెటింగ్.1700కుపైగా దేవాలయ కమిటీలు, 800కుపైగా నీటి సంఘాలు

256 సహకార సంఘాల పదవులు నామినేటెడ్‌లోనే

ఇప్పటికే ఆయా కమిటీల చైర్మన్లు, సభ్యులు, డైరెక్టర్లు రాజీనామా

నామినేటెడ్ పదవుల భర్తీపై ప్రభుత్వ ఉత్తర్వుల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వం మారింది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారం చేపట్టింది. దీంతో నామినేటెడ్ పదవుల కోసం ఆయా పార్టీల నాయకులు ఇప్పటి నుంచి మాకేంటి.. మీకేంటి అనే రీతిలో ఒకరికొకరు పోటీ పడుతున్నారు. గత ప్రభుత్వం నియమించిన కమిటీల సభ్యులంతా చాలావరకూ రాజీనామాలు చేశారు. దీంతో నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే నాటికి పదవుల పందేరం ఒక కొలిక్కి రావాలని టిడిపి, జనసేన నియోజవర్గ నాయకులు, ఎంఎల్ఎలు ఆలోచన చేస్తున్నారు. ఏ పార్టీకి ఏ పదవులు ఇవ్వాలనే దానిపై గత కొన్ని రోజులుగా గ్రామాలు, పట్టణాల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. నామినేటెడ్ పదవుల్లో ముఖ్యంగా మార్కెటింగ్, దేవాదాయ శాఖ కమిటీలు, నీటిసంఘాలు ఉండగా గత వైసిపి ప్రభుత్వ తరహాలో సహకార సంఘాల పదవులను నామినేటెడ్ పదవులుగా భర్తీ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఏలూరులో తొమ్మిది, పశ్చిమలో పది, మొత్తం 19 మార్కెట్ కమిటీలున్నాయి. ఒక్కో కమిటీలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కాకుండా 12 మంది సభ్యులు ఉంటారు. మార్కెటింగ్ కమిటీల్లో 266 మందికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంది. ఈ పదవులను ఎలా తీసుకోవాలనే దానిపై టిడిపి, జనసేన నాయకుల్లో సిగపట్లు సాగుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా లెక్కలు చూస్తే 1,724 దేవాలయాలు వరకూ ఉన్నాయి. వీటిలో రూ.25 లక్షల ఆదాయం వచ్చేవి-19, రూ.రెండు లక్షలుపైబడి రూ.25 లక్షల్లోపు ఆదాయం వచ్చేవి-251, రూ.రెండు లక్షల్లోపు ఆదాయం వచ్చేవి 1454 వరకూ ఉన్నాయి. వీటిలో రూ.రెండు లక్షల్లోపు ఆదాయం వచ్చే ఆలయ కమిటీలకు ఐదుగురు సభ్యులతో కమిటీలు, రూ.రెండు లక్షల నుంచి రూ.25 లక్షల ఆదాయం వచ్చే దేవాలయాలకు ఏడుగురు సభ్యుల కమిటీ, రూ.25 లక్షలుపైబడి ఆదాయం ఉన్న ఆలయాలకు తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఉంటాయి. ఉమ్మడి జిల్లాలోని అన్ని ఆలయాల్లో కలిపి మొత్తం 9,198 వరకూ పదవులు ఉన్నాయి. ఏ దేవాలయ కమిటీ పదవులు ఏ పార్టీ తీసుకోవాలో కూటమి పార్టీల నడుమ చర్చలు సాగుతున్నాయి. ఆలయ కమిటీల్లో స్థానం కోసం బిజెపి నాయకులు గట్టి పట్టుబడుతున్న పరిస్థితి ఉంది. ఇక జిల్లాలో అత్యంత ముఖ్యమైన పదవుల్లో సహకార సంఘాలు ఉన్నాయి. డిసిసిబి ఛైర్మన్, డైరెక్టర్లతోపాటు 256 సొసైటీలకు ఛైర్మన్, కమిటీ సభ్యులను నియమించాల్సి ఉంది. గత ప్రభుత్వం సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలను నియమించింది. ఈ ప్రభుత్వం అదేతరహాలో ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది. దీంతో డిసిసిబి కాకుండా సహకార సంఘాలకు సంబంధించి 768 మందికి పదవులు దక్కే అవకాశం ఉంది. గ్రామాల్లో అత్యంత ముఖ్యమైన పదవుల్లో నీటిసంఘాలు ఉన్నాయి. డెల్టా ప్రాంతంలతో ఈ పదవులకు మరింత పోటీ ఎక్కువగా ఉంటుంది. నీటి సంఘాలకు సంబంధించి జిల్లాలో మీడియం, మైనర్ నీటిసంఘాలు ఉన్నాయి. పశ్చిమ డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్, మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి నాలుగు, మైనర్ ఇరిగేషన్‌లో దాదాపు 800 సంఘాల వరకూ ఉన్నాయి. నీటిసంఘాలకు సంబంధించి అధ్యక్షులు, సభ్యులు ఉంటారు. ఆయా గ్రామాల వారీగా ఈ ప్రక్రియ సాగుతోంది. నీటిసంఘాలకు గడిచిన పదేళ్లలో ఎన్నికలు జరగలేదు. దీంతో ఈ పదవులకు గ్రామాల్లో గట్టి పోటీ ఉంది.

పలు పదవుల పంపకాలపై తర్జనభర్జనలు

పలు గ్రామాల్లో ఇప్పటికే టిడిపికి నీటిసంఘాల పదవులు, సహకార సంఘాల పదవులు జనసేనకు అన్నట్లు ఒప్పందాలు కుదర్చుకున్న పరిస్థితి ఉంది. కొన్నిచోట్ల ఇంకా అంతర్గతంగా చర్చలు సాగుతున్నట్లు చెబుతున్నారు. మార్కెటింగ్, దేవాదాయ పదవులకు సంబంధించి ఇక చర్చలు సాగుతున్నట్లు తెలుస్తోంది. జనసేన పోటీ చేసి గెలిచిన చోట టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జులు ఉన్నారు. పదవుల భర్తీ అంతా వారి కనుసన్నల్లోనే జరగాలని టిడిపి నేతలు, జనసేన ఎంఎల్ఎ ఆధ్వర్యంలో జరగాలని జనసేన నేతల మధ్య కొంత వార్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవుల భర్తీపై ప్రభుత్వ ఆదేశాలు వెలువడిన తర్వాత అసంతృప్త జ్వాలలు బయటపడే అవకాశం ఉందని పరిశీలకుల అంచనా. నామినేటెడ్ పదవుల భర్తీ సాఫీగా సాగిపోతుందా.. లేక టిడిపి, జనసేన మధ్య రచ్చగా మారుతుందా వేచిచూడాలి.

పాలకొల్లులో వర్షం

పాలకొల్లులో కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో బుధవారం వాతావరణం మారి ఆహ్లాదకరంగా ఉంది. మంగళవారం తీవ్ర ఎండ, ఉక్కపోతతో సతమతమైన ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సాయంత్రం నుంచి చినుకులు పడటంతో అంతా సేదదీరారు. రైతులు కూడా ఖరీఫ్ నాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికీ చాలా తక్కువ మంది నారుమళ్లు పోశారు.

పవన్, లోకేష్‌లతో మంత్రి నిమ్మల భేటీ

ప్రజాశక్తి - పాలకొల్లు

వెలగపూడిలోని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఇరువురి మధ్య కొద్దిసేపు పోలవరం ప్రాజెక్టుతోపాటు ఇతర అంశాలపైనా చర్చ సాగింది. అనంతరం మంత్రి నిమ్మల రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టిజి శాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి నిమ్మల రామానాయుడును ఆయన ఛాంబర్‌లో మాజీ మంత్రి పీతల సుజాత మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక తేవడం అభినందనీయం

ఉండి ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి - కాళ్ల

వివిధ రంగుల్లో 'ప్రజాశక్తి' ప్రత్యేక సంచిక తీసుకురావడం అభినందనీయమని ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. ప్రజాశక్తి ముద్రించిన విజయోత్సవ ప్రత్యేక సంచికను బుధవారం పెదఅమిరంలో కనుమూరు రఘురామకృష్ణంరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రత్యేక సంచిక నియోజకవర్గం గురించిన వివరాలతో ప్రచురించడం బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, మంతెన పెద నరసింహమూర్తి రాజు, జనసేన జిల్లా నాయకురాలు గవర్ల లక్ష్మి, జిల్లా నాయకులు తోట వాసు, టిడిపి నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, కొత్తపల్లి నాగరాజు, గాదిరాజు సుబ్బారాజు, ప్రజాశక్తి భీమవరం డివిజన్ ఇన్‌ఛార్జి గుండా సాయికుమార్, కాళ్ల విలేకరి గొట్టేటి శ్రీనివాసులు, పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ

మాదక ద్రవ్యాల నియంత్రణకు అంతా సహకరించాలి

జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అంతా సహకరించాలని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డు నుండి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బివి.రాజు కాలేజీ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్‌ఆదిత్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ డ్రగ్స్‌రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, పోలీసు శాఖకు యువత సహకరించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్‌డిపిఎస్ చట్టప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. దీనిపై ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే తెలియజేయాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత అవగాహన పెంచుకుని మంచి మార్గంలో పయనించాలని అజిత సూచించారు. జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువత మత్తు పదార్థాలవైపు మరలకుండా అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. వైద్య, ఆరోగ్యం, రెవెన్యూ, విద్య, అటవీ, డ్రగ్స్ తదితర శాఖల అధికారులు అందరూ పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని మార్కెటింగ్, అటవీ, పోలీసు అన్ని చెక్‌పోస్టుల్లో అధికారులు పటిష్ట నిఘా పెట్టాలన్నారు. డిగ్రీ, ఇంటర్ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎంఇఒలతో శిక్షణ, అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే అందరూ వైద్యాధికారులు ఏరియా హాస్పిటల్స్, సిహెచ్‌సిల్లో ఎక్కడైనా మాదకద్రవ్యాలు సేవించి ఎవరైనా వస్తే అలాంటి వారి వివరాలను పోలీసు శాఖకు అందజేయాలని సూచించారు. విఆర్‌ఎ, విఆర్‌ఒలకు గ్రామాల్లో డ్రగ్స్ సేవిస్తున్న వారి వివరాలను తెలియజేసేలా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్‌డిఒలకు జెసి ప్రవీణ్‌ఆదిత్య సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో జిల్లా ఎస్‌పి, జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెబ్ ఎఎస్‌పి ఎటివి.రవికుమార్, బివి.రాజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వేణు, వైస్ ప్రిన్సిపల్ ఎం.శ్రీలక్ష్మి, స్టూడెంటు కోఆర్డినేటరు ఒ.రంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా అధికారులు

సభలో మాట్లాడుతున్న మంతెన సీతారాం, కె.ఉమామహేశ్వరరావు, ఇళ్ల వెంకటేశ్వరరావు

సిఐటియు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పర్స సత్యనారాయణ శతజయంతి సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యాన 'నేటి కార్మికవర్గం-ఎదుర్కొంటున్న సవాళ్లు', 'అభివృద్ధి-సంక్షేమం' అనే అంశాలపై సెమినార్లు నిర్వహించారు. వీటిలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ప్రధానోపన్యాసాలు చేశారు. తొలుత నిర్వహించిన ప్రారంభ సభలో వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర నేత మంతెన సీతారాం, ఉభయగోదావరి జిల్లాల ఎంఎల్‌సి ఐళ్ల వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర నేత కె.ఉమామహేశ్వరరావు, రైతుసంఘం నేత బి.బలరాం, పర్స కుమార్తె లీల, సిఐటియు, ఇతర సంఘాల జిల్లా నేతలు పాల్గొని మాట్లాడారు.

వార్త మెయిన్‌లో..

మాట్లాడుతున్న బలరాం, లీల

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - తణుకు

తణుకు: కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ

తణుకు పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతీ సమస్యను పరిష్కరించాలని తణుకు నియోజకవర్గ ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, అంటువ్యాధులు ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రం ఆవిష్కరించి, పట్టణంలోని ప్రజా సమస్యల గురించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య సమస్య వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గత పాలకులు ఏరోజు పారిశుధ్యం గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సమస్యలను పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తణుకు పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుంచి పరిశుభ్రమైన పట్టణంగా ఉండేదని, అటువంటి మున్సిపాలిటీని కౌన్సిల్ లేనటువంటి పరిస్థితిని ఆసరాగా తీసుకుని మాజీ మంత్రి కారుమూరి పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శించారు. కౌన్సిల్ ఏర్పడే వరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బిజెపి సహకారంతో సమగ్రమైన మార్గంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత అందరిపైన ఉందన్నారు. ప్రతినెలా రివ్యూ చేసుకుని, ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇంటింటికీ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్స్ అనేది ప్రభుత్వ హామీ అని, దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించి ఇంటింటికీ తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో దాదాపు 25 వేల హౌస్ హోల్డ్స్ ఉంటే కేవలం 6 వేలు వాటర్ కనెక్షన్స్ మాత్రమే ఉన్నాయన్నారు. మిగిలిన వాటికీ జలజీవన్ మిషన్ ద్వారా హౌస్ హోల్డ్ కనెక్షన్స్ ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల హామీ ప్రకారం మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా పట్టణంలో రోడ్డు నెట్వర్క్‌ని అభివృద్ధి చేసే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొమ్మేటి వెంకటసుధాకర్, పరిమి వెంకన్నబాబు, పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, మాజీ కౌన్సిలర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

నరసాపురం: సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా మొదలైన సీజనల్ వ్యాధులపై వైద్య, శానిటరీ, సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డ్రెయినేజీల్లో నీరు నిల్వ లేకుండా క్లీన్ చేసి బ్లీచింగ్ చల్లించాలన్నారు. తాగునీటిని నిత్యం పర్యవేక్షించి వాటర్ శాంపిల్స్ తీసి టెస్టింగ్ పంపాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు.

వ్యవసాయ పరిశోధనా స్థానం ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో జరుగనున్న వందేళ్ల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆహ్వానిస్తామని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ వెల్లడించారు. నియోజకవర్గంలోని రెవెన్యూ, మండల పరిషత్ వ్యవసాయ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష చేశారు. దాళ్వా సీజన్‌లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు గడుస్తున్నా, రైతులకు సొమ్ము చెల్లించలేదని అన్నారు. పైగా గత ప్రభుత్వం రుణంగా తీసుకున్న రూ.3,200 కోట్లు ఇతర ఖాతాలకు మళ్లించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వంలోని పెద్దలతో మాట్లాడటం జరిగిందని, జులై మొదటివారం ప్రారంభం నుంచే దఫ దఫాలుగా రైతులకు ధాన్యం సొమ్ము చెల్లించడం జరుగుతుందన్నారు. అధిక దిగుబడి, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేసే విధంగా రైతులను సమాయత్తం చేయడం ద్వారా వారికి మేలు జరుగుతుందని, అలాంటి వాటి వైపు రైతులకు అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఆర్‌బికెలు రైతుల్ని పూర్తిగా దోచుకున్నాయి

గత ప్రభుత్వంలో ఆర్‌బికె కేంద్రాలు ఏర్పాటుచేసి, వాటి ద్వారా రైతుల్ని పూర్తిగా దోచుకున్నారని పితాని తీవ్రంగా విమర్శించారు. ఆర్‌బికెలు రైతులను లూటీ చేసే కేంద్రాలుగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఏవిధంగా మేలు జరుగుతాయో ఆవిధంగా రైతు భరోసా కేంద్రాల విధి విధానాలు ఏర్పాటు చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, రైతుల మధ్య చర్చ జరగాలని కోరారు. తద్వారా రైతులకు మేలైన విధానాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా అందించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిర్ధారించిన శాతానికి, రైస్ మిల్లర్లు వద్ద తేమ శాతానికి వ్యత్యాసాలు రావడానికి గల కారణాలను గమనించాలని, ఇటువంటి తప్పిదాలు జరగకుండా వ్యవసాయ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. గత ప్రభుత్వంలో రైస్ మిల్లర్లకు కనుసన్నల్లో వ్యవసాయ శాఖ పనిచేస్తుందని, రైతులకు మేలుచేసే విధంగా పనిచేయని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎంఎల్ఎ పితాని

బినామీల పనుల్లో ఉంటే సహించేది లేదు

రెవెన్యూ శాఖ ఇళ్ల పట్టాల పంపిణీ, రైతులకు భూ సర్వే, ప్రభుత్వ భూముల ద్వారా వ్యక్తం చేసిన సంఘటనలపై సమగ్ర సమాచారాన్ని అధికారులు తనకు అందించాలని ఆదేశించారు. లంక గ్రామాల్లో అసైన్మెంట్ భూముల వివరాలను ఇవ్వాలని కోరారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. గత ప్రభుత్వంలో బినామీ కాంట్రాక్టర్లు భవన నిర్మాణ పనులు చేపట్టారని పితాని మండిపడ్డారు. కొన్ని కమ్యూనిటీ హాల్స్ వద్ద ఉన్న భవన నిర్మాణ సామాగ్రిని తరలిస్తుంటే ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. 2014 తరువాత 2019 వరకు నిర్మించిన పిఆర్ వర్కులు గత ప్రభుత్వంలో నిలుపుదల చేయడం జరిగిందని వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత పాలకుల మాదిరిగా బినామీ కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేస్తే సహకరించేది లేదని, పద్ధతి మార్చుకొని అధికారులు తక్షణమే బదిలీపై వెళ్లవచ్చునని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వలు ఉండకుండా తక్షణమే మురుగు కాలువలకు వెళ్లేలా డ్రెయినేజీ వ్యవస్థను మార్పు చేయాలని, మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైతే మురుగు తొలగించేందుకు కచ్చా డ్రైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడి వెంకటేశ్వరరావు, మార్టేరు, పాలకొల్లు ఎడిఎలు, పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట, పోడూరు అగ్రికల్చర్ ఆఫీసర్లు, విఎఎస్‌లు, తహాశీల్దార్‌లు ఐపీశెట్టి, బిబిఎం.కృష్ణ, కె.లక్ష్మీ కళ్యాణి, ఆర్‌విబి రోహిణి, పిఆర్ఇఇలు కెఎస్ఎస్.శ్రీనివాసరావు, కె.రమాకాంత్ పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన కల్పించాలి

ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.సూర్యనారాయణ

ప్రజాశక్తి - గణపవరం

డయోరియాపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అర్థమయ్యే రీతిలో వైద్యాధికారులు అవగాహన కల్పించాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.సూర్యనారాయణ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల టాస్క్‌ఫోర్స్ సమావేశానికి గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.సంతోష్ నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.సూర్యనారాయణ మాట్లాడుతూ డయోరియాపై ప్రజలకు ఆగస్టు నెల వరకు గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, పంచాయతీ సిబ్బంది అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలాధికారులందరూ సహకరించాలని కోరారు. డాక్టర్ సంతోష్ నాయుడు మాట్లాడుతూ డయేరియా ఆరు నెలల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వచ్చే సూచనలు ఉంటాయని, అందువల్ల తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక తీసుకోవాలని చెప్పారు. పిల్లలకు ఒఆర్ఎస్ ద్రావణం, జింకి బిళ్లల ద్వారా డయోరియాను తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం ఎంఇఒ ఇ.శేషు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో పిల్లలను చేర్పించే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జెఇ కె.హరినాథ్ రాజు మాట్లాడుతూ ప్రతిరోజు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజులకు ఒకసారి ఒఆర్ ట్యాంకులను శుభ్రం చేస్తున్నామన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, హెచ్‌వి.పద్మజ, పిప్పర పిహెచ్‌సి సిఎంపిహెచ్‌ఒ జి.వెంకటేశ్వర్లు, హెచ్‌వి పి.సుబ్బలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సాగునీరివ్వాలి

కౌలురైతుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లాలో పంటకాలువలు వదిలి, సార్వా సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా ఇంతవరకు వ్యవసాయానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు అన్నారు. బుధవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో వ్యవసాయానికి ప్రస్తుతం ఏడువేల క్యూసెక్కుల నీరు అవసరం కాగా కేవలం నాలుగు వేల ఆరువందల క్యూసెక్కుల నీరే వదులుతున్నారన్నారు. జిల్లాలో పోడూరు, యలమంచిలి, పాలకొల్లు, నరసాపురం, వీరవాసరం, భీమవరం తదితర మండలాల్లో సాగునీరు సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ ప్రాంతాల్లో ఇప్పటికీ నలభై శాతం నారుమళ్లు వేయలేదన్నారు. ఇప్పుడు నారుమళ్లు ఆలస్యం అవుతుంటే ఆ ప్రభావం దాళ్వా పంటపై పడి మే నెలలో కోతలు వస్తున్నాయని, దీంతో రైతులు ప్రకృతి వైపరీత్యాలకు గురవ్వడం, పంట దిగుబడి తగ్గిపోవడంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పూర్తి స్థాయిలో సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడామని తెలిపారు.

వినతులు స్వీకరించిన ఎంఎల్ఎ నాయకర్

నరసాపురం: నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో నాయకర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని ఎంఎల్ఎ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యా సామగ్రి పంపిణీ

ఉండి: దాతలు సహకరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మరింత ఉన్నత స్థితికి చేరుకుంటారని నోబుల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స వెంకట సత్యనారాయణ రాజు అన్నారు. బుధవారం ఉండి మండలం పాందువ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు చింతలపాటి రాంబాబు, ఉపాధ్యాయులు గోపాల సహకారంతో సుమారు పదివేల రూపాయలు విలువచేసే విద్యా సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలు ఉన్నతమైనవి'

ఆకివీడు: దేశంలో రెండో స్థానంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలు చాలా ఉన్నతమైనవని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జివిజి కిషోర్ కుమార్ అన్నారు. బ్యాంక్ తన నూతన శాఖను బుధవారం ప్రారంభించారు. బ్రాంచ్ కార్యాలయాన్ని కిషోర్ కుమార్ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం హైదరాబాద్ జోన్ జీవిఎం జోనల్ మేనేజర్ రితేశ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా 24 లక్షల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారంతో 116 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న రెండవ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అన్నారు. బ్యాంక్ జోనల్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది, ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో 400పైగా శాఖలతో ఒక లక్ష కోట్ల టర్నోవర్‌లో ఉందన్నారు. విజయవాడ ప్రాంతీయ కార్యాలయం పరిధిలో ఎపి 4 జిల్లాలను కవర్ చేస్తూ సుమారు రూ.19 వేల కోట్ల వ్యాపారాన్ని కలిగి ఉందని వివరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ రిటైల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఇ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి స్థానిక ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ డిజిఎం(ఆర్ఎం) చందన్ సాహు, బిఎం.పాతపాటి శ్రీనివాస్, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ జామి హైమావతి, వ్యాపారులు పాల్గొన్నారు.

డ్రెయినేజీని పరిశీలించిన ఎంఎల్ఎ నాయకర్

నరసాపురం: స్టీమర్ రోడ్డు బీచర్ హైస్కూల్ వద్ద ఉన్న డ్రెయినేజీని ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ బుధవారం పరిశీలించారు. డ్రెయినేజీలో మురుగు రోడ్డుపైకి రావడంతో మున్సిపల్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నాయకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంటాబ్బాయి, పోలిశెట్టి సాంబ, గట్టెం శ్రీనివాస్, నిమ్మల తారక రామారావు ఉన్నారు.

బిసి వెల్ఫేర్ అధికారులు స్పందించాలని వినతి

పెనుమంట్ర: రాష్ట్ర వ్యాప్తంగా గత 7 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న బిసి హాస్టల్ మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.శ్యాంబాబు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, గతంలో మాదిరిగానే విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేసి, వర్కర్లకు పెండింగ్ జీతాలివ్వాలని డిమాండ్ చేశారు.

'ధైర్యంగా ఉండండి.. మంచి రోజులొస్తాయ్'

నరసాపురం: వైసిపి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని, ధైర్యంగా ఉండాలని, మంచి రోజులు వస్తాయని, గెలుపు ఓటములు సహజమని నరసాపురం మాజీ ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదునూరి ప్రసాదరాజు కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ఒంటరిగా, ఓటమికి కృంగిపోకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

'ఎస్‌సి వర్గీకరణ తగదు'

ఆచంట: ఎస్‌సి వర్గీకరణ చేస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాలలపై వివక్షత చూపుతున్నారని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు చేసిన ఎస్‌సి వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు. సిఎం చంద్రబాబు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని అనడం మాల మహానాడు తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

పంట బోదెలోకి దూసుకెళ్లిన టిప్పర్

మొగల్తూరు: పంట బోదెలోకి టిప్పర్ దూసుకెళ్లిన సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. కాళీపట్నం దారితిప్ప గ్రామాల మధ్య ఉన్న మలుపులో బుధవారం తెల్లవారుజామున భవన నిర్మాణ సామాగ్రి తీసుకువెళ్లే టిప్పర్ పంట బోదెలోకి దూసుకు వెళ్లింది. టిప్పర్ తిరగబడకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఎవరికి ఏమీ కాలేదని స్థానికులు తెలిపారు.

గడ్డివాములు దగ్ధం

మంటల్లో కాలిపోయిన మూగజీవాలు

యలమంచిలి: మండలంలోని కాజ పడమర గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రోడ్ల పక్కన ఉన్న 3 గడ్డివాములను దగ్ధం చేశారు. ఆ గడ్డివాములు అంటుకోవడంతో పక్కనే ఉన్న మూగజీవాల కోసం వేసిన పాకలు దగ్ధమయ్యాయి. ఆ పాకలో ఉన్న మూగజీవాలు సుమారు 50 శాతం నుండి 80 శాతం వరకు కాలిపోయాయి. రోడ్ల పక్కన ఉన్న గడ్డివాములే లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ దారుణానికి పాల్పడుతున్నారు. కాజ పడమర గ్రామానికి చెందిన కృపారావు అనే రైతుకు సంబంధించి మూడు గేదెలు దగ్ధమయ్యాయి. ఒక గేదె సుమారు 80 శాతం కాలిపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఆ గేదెకు కన్ను కూడా పేలిపోయింది. మరొక రైతుది 10 ఎకరాల వరకు ఉన్న గడ్డి మేటును దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది ఆ మంటలను అదుపు చేశారు. జరిగిన సంఘటనపై పోలీస్ అధికారులు సంబంధిత రైతుల నుంచి వివరాలను తీసుకుని తొందరలో నిందితులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

వృద్ధురాలు మృతి

పెనుమంట్ర: మండలానికి చెందిన నెగ్గిపూడి గ్రామంలోని చించినాడ కాలవ గట్టున నివాసం ఉంటున్న అడబాల వెంకాయమ్మ(109) శతాధిక వృద్ధురాలు ఎలాంటి అనారోగ్యం లేకుండా మృతి చెందారు. ఈ ఘటన మూడు రోజుల క్రితం జరగ్గా ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈమె ఇరుగు పొరుగు వారితో తలలో నాల్కలా మెలిగి, మంచితనానికి మారుపేరుగా అందరిచేతా అనిపించుకొనే వారని స్థానికులు తెలిపారు. వెంకాయమ్మ మృతి పట్ల స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు వెలగల మల్లిఖార్జున రెడ్డి, అకేటి వెంకట రావు, పరిసర వాసులు తమ సంతాపం వ్యక్త చేశారు.

నేషనల్ హైవే కనెక్టవిటీకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఉభయగోదావరి జిల్లాలను కలుపుతూ వశిష్ఠ-గౌతమి గోదావరి నది పాయల మీద కోడేరు-పి.గన్నవరం నేషనల్ హైవే కనెక్టవిటి చేసేందుకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేయాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. వారి స్వగృహంలో భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు ముందు రా కదలిరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి లంక ప్రజల చిరకాల స్వప్నం గోదావరి బ్రిడ్జి నిర్మాణానికి చిత్తశుద్ధితో ఉన్నామని అన్నారని, అదే ప్రకారం అధికారం రాగానే నిధులు మంజూరు చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని పితాని గుర్తు చేశారు. లంక ప్రజల ఎన్నికల హామీని అమలు చేసేందుకు చంద్రబాబు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గతంలో రూ.50 కోట్లతో పుచ్చలంక-అయోధ్య లంక బ్రిడ్జికి శంకుస్థాపన చేయడం జరిగిందని, మళ్లీ పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నియోజవర్గంలో ఉన్న పెనుగొండ, పోడూరు, ఆచంట, పెనుమంట్ర మండలాల్లో పలుచోట్ల పూర్తి, పాక్షికంగా అధ్వానంగా ఉన్న ఆర్అండ్‌బి రహదారులు వర్షాకాలం రాకుండానే మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఎన్‌బిఆర్, స్టేట్ హైవే నిధులతో రోడ్ల నిర్మాణానికి అంచనాలు వేయాలని, దశలవారీగా అన్ని చోట్లా రహదారుల నిర్మాణం చేపట్టేందుకు నిధులు సమకూరుస్తామని, నిర్మాణం పనులు, టెండర్ ప్రక్రియ శరవేగంగా పూర్తి చేసి, పనులు చేసేందుకు ఇంజనీరింగ్ వ్యవస్థ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆర్ అండ్ బి ఇఇ ఎస్.లోకేశ్వరరావు, డిఇ ఎన్.సాంబశివరావు, ఆర్అండ్‌బి ఎఇ యశ్వంత్, టిఆర్‌వి.ప్రసాద్, కనకరాజు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పలుచోట్ల అవగాహన

తాడేపల్లిగూడెంలో అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - నరసాపురం

మాదకద్రవ్యాలు యువతలోని శక్తిని క్షీణించేలా చేస్తాయని, మానసిక ఒత్తిళ్లకు గురిచేస్తాయని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. మత్తు, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కళాశాల స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ యూనిట్ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో మొగల్తూరు ఎస్ఐ కె.వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలను, అవి వాడడం వల్ల పోలీసు వారు తీసుకునే చర్యలను పిపిటి రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ, కోశాధికారి కెవి.స్వామి, డైరెక్టర్ ఎ.శ్రీహరి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.గోపీచంద్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం: మాదక ద్రవ్యాల వలలో పడి విద్యార్థులు విలువైన జీవితాలను పాడు చేసుకోవద్దని తాడేపల్లిగూడెం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారి మద్దాల శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం తాడేపల్లిగూడెం స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ సిబ్బంది స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలలో పడి విలువైన జీవితాలు పాడు చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని రసాయనశాస్త్ర విభాగం వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. కళాశాల, పాలకొల్లు స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సంయుక్తంగా ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు నిత్య జీవితంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లను పెంచుకుని ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలిపారు.

నరసాపురం: మాట్లాడుతున్న ఎస్ఐ వెంకట రమణ

యలమంచిలి: అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఏనుగువాని లంక గ్రామ సచివాలయంలో బుధవారం నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు.

భీమవరం టౌన్: యువత మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సూచించారు. మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భీమవరం ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా బుధవారం పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గర్భిణులకు నార్మల్ డెలివరీ అయ్యేట్టు చూడాలి : ఎంఎల్ఎ

పెనుమంట్ర: గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ ప్రసవాలకు ప్రాధాన్యత తగ్గించి, నార్మల్ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒపి పెరగాలని సూచించారు. పిహెచ్‌సిలకు వచ్చే కేసులను సిహెచ్‌లకు మాత్రమే రిఫరల్ చేయాలని సూచించారు.

పాలకొల్లు రూరల్: గర్భవతులకి ఇచ్చే మాతా శిశు సంరక్షణ కార్డు తప్పనిసరిగా పూర్తి చేయాలని, వారికి టిటి ఇంజక్షన్లు సకాలంలో అందజేసి, పుట్టిన ప్రతి బిడ్డకి వ్యాధి నిరోధక టీకాలు అన్ని అందించేటట్లు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు తెలిపారు. లంకలకోడేరు ఒకటవ సచివాలయం వద్ద జరిగిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వర రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

విద్యార్థులు ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలి

భీమవరం టౌన్: దాతలు అందించే ఆర్థిక ప్రోత్సాహకాలు వినియోగించుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని డిఎన్ఆర్ కళాశాల పాలకవర్గ ఛైర్మన్ గోకరాజు నరసింహారాజు అన్నారు. బుధవారం ఇంజనీరింగ్ కళాశాలలో దాతల ప్రోత్సాహంతో ఈ విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్, ఇంటర్మీడియట్, పీజీ, విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు, స్వచ్ఛంద సంస్థలైన మంతెన రామలింగరాజు ఫౌండేషన్, వసుధ ఫౌండేషన్ పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో శ్రీగౌతమి విద్యార్థుల ప్రతిభ

నరసాపురం: జూనియర్ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో నర్సాపురం శ్రీగౌతమి విద్యార్థులు స్టేట్ సెకండ్, టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించినట్లు శ్రీగౌతమి విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి దుర్గా ప్రసాద్ తెలియజేశారు. జూనియర్ బైపిసి గ్రూప్‌లో ఎమ్‌డీ ఫారిహ 440 మార్కులకి గాను 435 మార్కులు సాధించి నర్సాపురం పట్టణంలో చరిత్ర సృష్టించి స్టేట్ సెకండ్ ర్యాంక్, టౌన్ ఫస్ట్ ర్యాంకు, అదేవిధంగా జూనియర్ ఎంపిసి గ్రూప్‌లో 470 మార్కులకి బొడ్డు గోపిక 465 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు, టౌన్ ఫస్ట్ ర్యాంకు, ఎవిఎస్ రామ సాయి 470 మార్కులకి 464 మార్కులు సాధించి స్టేట్ థర్డ్ ర్యాంకు, టౌన్ సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. 450 మార్కులు దాటి 24 మంది విద్యార్థులు, 400 మార్కులు దాటి 40 మంది విద్యార్థులు సాధించారని, అత్యధిక ఉత్తీర్ణత శాతంతో విద్యార్థులు పాస్ అయ్యారని తెలిపారు.

ఎమ్‌డి.ఫరిహా, బొడ్డు గోపిక, ఎస్.రామ సాయి

'దాతల సహకారంతోనే గ్రామాలాభివృద్ధి సాధ్యం'

కాళ్ల: గ్రామాల్లో దాతల సహకారం ఉంటే గ్రామాలాభివృద్ధి సాధ్యమవుతుందని ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. వెంకయ్య వయ్యేరు, అన్నయ్యకోడు పంట కాలువలను ఆయన బుధవారం పరిశీలించారు. పంట కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దాతలు తమ వంతుగా సహాయం చేస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గేదల జాన్, జనసేన నియోజవర్గ ఇన్‌ఛార్జి జుత్తుగ నాగరాజు, గుండా బత్తుల వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండి: దాతలు సహకరిస్తే మురుగు కాలువల ప్రక్షాళన మరింత వేగంగా జరుగుతుందని ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. బుధవారం సాయంత్రం ఉండి వాంద్రం రహదారిలోని బొండాడ డ్రెయిన్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు కరిమెరక నాగరాజు పాల్గొన్నారు.

ఆకివీడు: మండలంలో సాగు, తాగు నీటికి ప్రధాన వనరు అయిన వెంకయ్య కాలువలో నీటి పారుదలకు అడ్డంకిగా ఉన్న గుర్రపుడెక్క, తూడు తొలగింపు కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఎంఎల్ఎ రఘురామకృష్ణంరాజు ఆధ్వర్యంలో సేకరించిన ప్రత్యేక ఉండి నిధి ద్వారా సేకరించిన నిధులతో ఈ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ పనులను బుధవారం సాయంత్రం రఘురామకృష్ణంరాజు పరిశీలించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అత్యాచార హంతుకులను కఠినంగా శిక్షించాలని వినతి

ప్రజాశక్తి - నరసాపురం

బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెం గ్రామంలో చేనేత బిడ్డ పముజుల సుచరితపై అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హంతకులను వెంటనే కఠినంగా శిక్షించాలని స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలోని ఎఒ రామకృష్ణకి వినతిపత్రం అందజేశారు. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఈమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీవర్స్ యూనైటెడ్ ఫ్రెండ్ జిల్లా కన్వీనర్ కనకం వరప్రసాద్, నరసాపురం పట్టణ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ మాట్లాడుతూ హంతుకులను కఠినంగా శిక్షించాలని, శిక్ష చూసి మరెవరు ఆడపిల్లల జోలికి వెళ్లడానికే భయపడే విధంగా ఉండాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఇప్పటికే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని, అంతటితో సరిపెట్టుకోకుండా బాధిత కుటుంబాన్ని ఆదుకొని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ యూనైటెడ్ ఫ్రంట్ కోశాధికారి సమతం శివప్రసాద్, కర్ణభక్తుల అధ్యక్షులు సమతం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆచంట

సేవా దృక్పథంతో అందజేసిన నోటు పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆచంట వేమవరం పసల పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జివిఎల్.సుబ్బలక్ష్మి అన్నారు. బుధవారం ఆచంట వేమవరం పసల పేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ సేవా సమితి పాలకొల్లు లాకులు పేట వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఎస్.నాగరాజు, పెద్దలు కె.భాగ్యరాజు పాల్గొన్నారు.

చిన్నారికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు: పాలకొల్లు పట్టణ 18వ వార్డుకు చెందిన 13 నెలల పాప వైద్యం విషయంలో ఇచ్చిన మాటను రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిలబెట్టుకున్నారు. విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రిలో చేరిన చిన్నారి అక్షరను చూసేందుకు బుధవారం స్వయంగా ఆస్పత్రికి వెళ్లారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఆ పాప సర్జరీకి సంబంధించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. వార్డులోకి వెళ్లి ఆ చిన్నారిని చూసి ఆమె తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదని, అంతా తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు.

పాస్‌పోర్టు పోయినది

ప.గో.జిల్లా, మొగల్తూరు మండలం, పెదపల్లిపాలెం, డోరు నెం.24-73/1 నివాసి కొల్లాటి సురేష్ గారి భార్య కొల్లాటి శాంతి దుర్గా అను నేను **ది.22-06-2024వ** తేదీన నరసాపురం బస్టాండ్ నుండి మెడికల్ నిమిత్తం క్లినిక్‌కు వెళ్తుండగా నరసాపురం మెయిన్ రోడ్డు ఏరియా నందు నా హ్యాండ్ బ్యాగ్ నందు ఉంచుకున్న నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ పడిపోయినది. నేను పాస్ పోర్ట్ ది.27-06-2017 వ తేదీన **R2778179** వైజాగ్ లో పొందియున్నాను. నేను ఎంత వెతికినా దొరకలేదు. కాబట్టి ఎవరికైనా దొరికిన నాకు అందజేయవలసినదిగా కోరి ప్రార్థించుచున్నాను.

కొల్లాటి శాంతి దుర్గా, W/o.సురేష్ , పెదపల్లి పాలెం, మొగల్తూరు మండలం. సెల్ : 9030052016

దస్తావేజులు పోయినవి

ప.గో. జిల్లా పోడూరు మండలం జిన్నూరులో సర్వే నెంబర్ 62/3A, వైశాల్యం 484 చ.గ. విభజన 4090/1999 దస్తావేజు నెం.3329/1993, 3570/1999 తెన్నేటి లక్ష్మీ కాంతమ్మ w/o. లాజరస్, ఇంటి నెంబర్ 5-37, జిన్నూరు పేరున ఉన్న ఇంటి దస్తావేజు పోయినది. ది. 01.06.2024 శనివారం రోజున మా స్థలం యొక్క సదరు ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ కాపీలు తీయు నిమిత్తం మోటార్ బైక్ నకు తగిలించుకుని జిన్నూరు మా ఇంటి నుంచి పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్ కు వెళుతుండగా సదరు దస్తావేజుల కవరు సంచి తెగి పడిపోయినట్లుగా గమనించాను. వెనువెంటనే జిన్నూరు రోడ్డు, పాలకొల్లు చుట్టుప్రక్కల ఎంత వెతికినా సదరు దస్తావేజుల సంచి కనబడలేదు. ఎవరికైనా దొరికిన యెడల మాకు పై అడ్రస్ కు సమాచారం ఇవ్వగలరని కోరి ప్రార్ధించుచున్నాను. నా సెల్ నెంబర్ **99893 69472, 85558 07496.**

దస్తావేజులు పోయినవి

ప.గో. జిల్లా యలమంచిలి మండలం గగ్గిపర్రు గ్రామ కాపురస్తులు కాపిశెట్టి ఉమామహేశ్వరరావు c/o.కె.కృష్ణారావు, డోర్ నెంబర్ 6-4, గగ్గిపర్రు, అడవి పాలెం పంచాయతీ, యలమంచిలి మండలం కి చెందిన దస్తావేజు నెంబర్ 2827/2011 దస్తావేజులు జెరాక్స్ తీసికునే నిమిత్తం మోటార్ బైక్ పై మా ఇంటి నుంచి అడవిపాలెం సెంటర్‌కు ది . 17-6-2024న వెళ్తుండగా దారిలో పడిపోయినవి. దారిలో ఎంత వెదికినను సదరు దస్తావేజులు దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల పై చిరు నామాలో ఇవ్వగలరు. తగిన పారితోషికం అందించబడును.

కాపిశెట్టి ఉమామహేశ్వరరావు
సెల్ నెంబర్ 7997406269
నా ఆధార్ నెంబర్ 555054612368

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి / (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S.No.161/2018

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్, పాలకొల్లు ...వాది
అండ్
పజ్జారి వీరమణి ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు :
పజ్జారి వీరమణి, W/o.శ్రీనివాసరావు,
డోర్‌నెం.22-5-8రు, సాయినగర్, కాలనీ,
పాలకొల్లు-534260, ప.గో.జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి / (సీనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.8-7-2024 సం॥రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి,
నరసాపురం నరసాపురం-534275, ప.గో.జిల్లా.
తేది:26-6-24 ఫోన్: 08814-274628

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ రెండవ అదనపు జిల్లా జడ్జి, ఏలూరు (MACT) వారి కోర్టులో

MVOP No.326/2021

బిట్వీన్ :
గొబ్బూరి రోజా ...పిటిషనర్
మరియు
హరిజిన్‌దర్ సింగ్ మరియు వగైరాలు ...రెస్పాండెంట్లు

పై నెంబర్ MVOP ను పిటీషనర్ గొబ్బూరి రోజా గారు ఆమె భర్త 1-12-2020వ తేదీన యాక్సిడెంట్‌లో చనిపోవుట వలన నష్టపరిహారం నిమిత్తము దాఖలు చేసియున్నారు. దీనిపై మొదటి రెస్పాండెంట్ అయిన Harijinder Singh, Male, Aged 55 Yrs, Driver of Lorry bearing No.CG07Bq5638, R/o.Plot-43, T.P.Nagar, Tatibandh, Rajpur CG492001.

అనువారికి ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.5-7-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియచేయవలెను. లేనిఎడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

అంబుల వెంకట నారాయణ
ఏలూరు. న్యాయవాది, ఏలూరు.
తేది. 26-6-24 సెల్: 9848422155

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
విలేకరులు కావలెను
మీరు జర్నలిస్టు కాదలచుకున్నారా?
మీకు సామాజిక స్పృహ ఉన్నదా?
విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు ఈ క్రింది కేంద్రాల్లో ఆసక్తి గల విలేకరులు కావలెను
అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యలపై అవగాహన
-: విలేకరులు కావాల్సిన ప్రాంతాలు :-
నూజివీడు, జంగారెడ్డిగూడెం, కైకలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం అర్బన్
రూరల్ కేంద్రాలు: దెందులూరు, పెదవేగి, విజయరాయి, ఏలూరు, పెదపాడు, నిడమర్రు, లింగపాలెం, వేలేరుపాడు, తాడేపల్లిగూడెం, పెంటపాడు, తణుకు, అత్తిలి, ఇరగవరం, నరసాపురం, భీమవరం, ఆకివీడు, మొగల్తూరు
ఇంటర్వ్యూ : తేది: 01-07-24 సోమవారం ఉదయం 9.30 గంటల నుండి
ఇంటర్వ్యూ జరుగు ప్రదేశం:
ప్రజాశక్తి కార్యాలయం, బొలుసువారివీధి, పవర్‌పేట, ఏలూరు
ఫోన్ నెం: 99493 66196, 89191 70815, 94900 99168, 94900 99190

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.1422/2022 in O.S.No.92/2022

పిటీషనర్లు /వాద్లు :
శ్రీమతి పెరుమాళ్ళ ఇందు and 2 Others
రెస్పాండెంట్లు/ప్రతివాద్లు :
పెరుమాళ్ళ కొండలరావు and 6 Others
4వ రెస్పాండెంటు /D4 :
పెరుమాళ్ళ వెంకటసాయి, S/o.నాగబాబు, వయస్సు 23 సం॥లు, Pvt. ఎంప్లాయి, డోరునెం.2-1, పెద ఉప్పరగూడెం, H/o.మందపాడు, H/o.ఐ.భీమవరం, ఆకివీడు మండలం, ప.గో.జిల్లా. BJCJC.
7వ రెస్పాండెంటు /D7 :
దిగుమర్తి బాబూరావు, S/o.శామ్యూల్, వయస్సు 42 సం॥లు, వ్యవసాయం, డోరునెం.2-108, ఇంజేటిపేట, దిగమర్రు గ్రామం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు I.A.1422/2022కి సంబంధించి అనేక పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా 4,7 రెస్పాండెంట్లు / ప్రతివాదులకు నోటీసులు పంపించినప్పటికిన్నీ సదరు 4,7 రెస్పాండెంట్లు నోటీసులు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నారు. కావున సదరు 4,7 రెస్పాండెంట్లు / ప్రతివాదుల హాజరు నిమిత్తము ది.**31-07-2024** తేదీకి పై నెంబరు I.A వాయిదా అయివున్నది. కాబట్టి సదరు 4,7 రెస్పాండెంట్లు/ప్రతివాదులు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని సదరు తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెను. లేనియెడల సదరు 4,7 రెస్పాండెంట్లు / ప్రతివాదులు పరోక్షమందు పై నెంబరు I.A తీర్మానించబడును.

భీమవరం **కె.సోమశేఖర ప్రసాద్**
26-06-2024 అడ్వకేట్, భీమవరం.

ప్రకటన

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి / జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, (జూనియర్ డివిజన్ నరసాపురం)

O.S.No.318/2023

బిట్వీన్ :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం ...వాది
అండ్
తోంటా బాబూరావు అండ్ అనదర్ ...ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు :
D1: తొంటో బాబూరావు, S/o.వెంకన్న, డో.నెం.3-116, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.534 268
D2: వేముల హిమబిందు, W/o.ప్రసాదు, డో.నెం.5-114, 4th బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప.గో.జిల్లా.534 268

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం అడిషినల్ సివిల్ జడ్జి / (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.5-7-2024 సం॥రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ
అడ్వకేట్, 3-4-10, జంపావారి వీధి,
నరసాపురం నరసాపురం-534275, ప.గో.జిల్లా.
తేది:26-6-24 ఫోన్: 08814-274628

మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.92/2022

వాద్లు :
శ్రీమతి పెరుమాళ్ళ ఇందు and 2 Others
ప్రతివాద్లు :
పెరుమాళ్ళ కొండలరావు and 6 Others
4వ ప్రతివాది :
పెరుమాళ్ళ వెంకటసాయి, S/o.నాగబాబు, వయస్సు 23 సం॥లు, Pvt. ఎంప్లాయి, డోరునెం.2-1, పెద ఉప్పరగూడెం, H/o.మందపాడు, H/o.ఐ.భీమవరం, ఆకివీడు మండలం, ప.గో.జిల్లా. BJCJC.
7వ ప్రతివాది :
దిగుమర్తి బాబూరావు, S/o.శామ్యూల్, వయస్సు 42 సం॥లు, వ్యవసాయం, డోరునెం.2-108, ఇంజేటిపేట, దిగమర్రు గ్రామం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.

పై నెంబరు దావాకు సంబంధించి అనేక పర్యాయములు శ్రీకోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా 4,7 ప్రతివాదులకు దావా సమన్లు పంపించినప్పటికీ సదరు 4,7 ప్రతివాదులు దావా సమన్లు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నారు. కావున 4,7 ప్రతివాదులకు హాజరు నిమిత్తము ది.**31-07-2024** తేదీకి పై నెంబరు దావా వాయిదా అయివున్నది. కాబట్టి సదరు 4,7 ప్రతివాదులు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని సదరు తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెను. లేనియెడల సదరు 4,7 ప్రతివాదులు పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.

భీమవరం **కె.సోమశేఖర ప్రసాద్**
26-06-2024 అడ్వకేట్, భీమవరం.